క్లుప్తంగా

వృద్ధాశ్రమానికి సామగ్రి విరాళం



సామగ్రిని అందజేస్తున్న మహిళలు

డోన్ : పట్టణంలోని హోసన్నా వృద్ధాశ్రమానికి వేసవిలో అవసరమయ్యే రూ.3వేల అవసరాలకు వినియోగించే సామగ్రిని కిరణ్మయి, లావణ్య గురువారం విరాళంగా అందేశారు. వృద్ధుల సౌకర్యార్థం నీటి నిల్వ డ్రమ్ములు, టబ్బులు, బిందెలు, ప్లాస్టిక్ బకెట్లు తదితర సామాగ్రిన వారు ఆశ్రమ నిర్వాహకుడు జాన్ ప్రభాకర్ తెలిపారు.

మంచినీటి సమస్య పరిష్కారం



మున్సిపల్ చైర్మన్, అధికారులను సత్కరిస్తున్న దృశ్యం

డోన్ : కొన్ని నెలలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న 12వ వార్డు పరిధిలోని కొండప్రాంతం వీధి ప్రజల సమస్యను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ డాక్టర్ జయరాం, డీఈ రసూల్, ఏఈ సురేష్ పరిష్కరించారు. సమీపంలోని మంచినీటి బోరుకు పైపులైన్‌ను వేసి నీటి సరఫరా చేయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు చైర్మన్, కమిషనర్, డీఈ, ఏఈలను కౌన్సిలర్లు స్వర్ణలత, మహేశ్వరరెడ్డితోపాటు స్థానికులు ఘనంగా సన్మానించారు. వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న సభ్యులు

డోన్ టౌన్ : పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గురువారం క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పాల్ జాషువా జన్మదిన సందర్భంగా ఆయన ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు ఆదాం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి జాన్సన్‌బాబు, సభ్యులు పవన్ కుమార్, దాత పాల్ జాషువా, హుస్సేన్, జిలానీ, అజయ్, తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి



జ్ఞాన సరస్వతీ వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

బేతంచెర్ల: పదవ తరగతి విద్యార్థులు మీ తల్లి దండ్రుల ఆకాంక్షల మేరకు కష్టపడి చదివి శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆశీస్సులతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈఓ రామాంజనేయులు సూచించారు. ఆలయ పాలక మండలి సభ్యులు, వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో గురువారం మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో జ్ఞాన సరస్వతీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ రంగాపురం జెడ్పీ హైస్కూలు పదవ వర తగతి విద్యార్థులకు ఈఓ, పాలక మండలి సభ్యుల చేతుల మీదుగా పరీక్ష ప్యాడులు పెన్నులు, జామెంట్రిక్ బాక్సలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు క్రిష్టారెడ్డి, , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వాసి మృతి



మృతి చెందిన ముద్దూరు మహేశ్వరరెడ్డి

డోన్ రూరల్ : స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గురువారం హైదరాబాద్‌కు చెందిన ముద్దూరు మహేశ్వరరెడ్డి (50)మృతి చెందినట్లు రైల్వే జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. మృతునిది రంగారెడ్డిలోని శ్రీరామనగర్ అన్నారు. ఇతను డోన్‌కు ఎందుకు వచ్చాడనే విషయాలు తెలియవని, రైల్వే స్టేషన్ ముఖద్వారం వద్ద పడి ఉండడాన్ని ప్రయాణికులు సమాచారం ఇచ్చారన్నారు. అక్కడికి చేరుకొని పరిశీలించగ అప్పటికే మృతి చెందాడని, అతని ఆధార్‌కార్డు ద్వారా బంధువులకు సమాచారం అందించామన్నారు. మృతదేహన్ని డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచామన్నారు.

వృద్ధురాలి మృతదేహానికి అంత్యక్రియలు

డోన్ టౌన్ : పట్టణంలోని సాంజ్యో స్కూల్ పక్కన ఉన్న ఆధరణ వృద్ధాశ్రమంలోని వృద్ధురాలు నాగలక్ష్మ(55)అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఎవ్వరు లేని ఆమె గురించి ఆశ్రమ నిర్వాహకురాలు పద్మ ద్రోణాచలం సేవా సమితి సభ్యులను సంప్రదించారు. ఈ మేరకు వృద్ధురాలి మృతదేహన్ని హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయ ప్రకారం సమితి ఆత్మ బంధువులు 91వ అంత్యక్రియలను నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు మురళి,సయ్యద్‌వలి తదితరులు పాల్గొన్నారు.



వేదికపై ఆశీనులైన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రానాథ్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, నాయకులు హబిబుల్లా, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, అధికారులు

సీఎం జగనన్న రాక... ఓ పండుగ!

- వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలా అమలవుతున్న సీఎం హామీలు
- రెండుపంటలు పండించుకునేలా సాగునీరందించిన భగీరథుడు
- సీఎం బహిరంగ సభలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సీఎం జగన్‌కు ఘనంగా స్వాగతం పలుకుతున్న మహిళలు



వందపడకల ఆసుపత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక ఓ పండగ అని, సభా ప్రాంగణంలోని జనం ఉత్సాహం ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సీఎం రాక కోసం మీరు ఎంతగా ఎదురు చూస్తున్నారనే విషయం మీ కేరింతలు చెబుతున్నాయన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడతకు సంబంధించి బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం నిర్వహించిన బహిరంగ సభకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా పట్టణంలో రూ.22 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రికి సంబంధించి సభా ప్రాంగణం వద్దనే శిలాఫలకాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. సీఎం ప్రసంగానికి ముందు ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం జగనన్న సహకారంతో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలు గా అంకితభావంతో అభివృద్ధి చేశామన్నారు. నాడు బనగానపల్లెలో వీరబ్రహ్మేంద్ర స్వామి రాసిన కాలజ్ఞానం ఏ విధంగా నిజమవుతుందో.. సీఎం వైఎస్ జగనన్న ఇచ్చిన హామీలన్నీ అలానే సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తగ్గినా రైతులకు ఇబ్బందిలేకుండా ఎస్సార్‌బీసీకి అనుసంధానంగా ఉన్న గోరుకల్లు రిజర్వాయర్‌ను నింపి ఆయకట్టుకు రెండుపంటలు పండించుకునేలా సాగునీరందించిన భగీరథుడు జగనన్న అని కొనియాడారు. డీఎంఎఫ్ నిధులతో బనగానపల్లె కోవెలకుంట్ల, కొలిమిగుండ్లల్లో రోడ్డు విస్తర్ణ పనులు పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అదేవిధంగా బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో అన్నివసతులతో నిర్మించిన వందపడకల ఆసుపత్రిని నిర్మిచగలిగామని, ఈ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆసుపత్రిలో సకలవైద్య సేవలు అందుతాయని, ఇక నంద్యాల, కర్నూలు ఆసుపత్రులకు ఇక వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. బనగానపల్లె అభివృద్ధికి అన్నివిధాలుగా చేయూతనిచ్చిన జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని స్పష్టం చేశారు.

పేదల ఇళ్ల స్థలాల పంపిణీని కోర్టుకెళ్లి అడ్డుకున్న బీసీ...

బనగానపల్లె పట్టణంలోని పేదలకు 3,200 మందికి ఇంటి స్థలాలు పంపిణీకి తాను సర్వం సిద్ధం చేయగా ఓర్వలేని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని ఎమ్మెల్యే కాటసాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ జరిగితే తనతోపాటు సీఎం జగనన్నకు మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతోనే బీసీ జనార్దన్‌రెడ్డి పేదల సొంతింటి కలను అడ్డుకున్నారని విమర్శించారు. పేదలకు మంచి జరిగితే బీసీ జనార్దన్‌రెడ్డి ఓర్వలేడన్నారు. కోర్టు ద్వారా నెలకొన్న సమస్యను తొలగించి ఇళ్ల పట్టాల పంపిణీ చేయించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు.

గనుల రాయల్టీ తగ్గించండి

బనగానపల్లె నియోజకవర్గంలో నాపరాతి గనులు ఎక్కువగా ఉన్నందున, మన ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే గనులకు రాయల్టీ తగ్గిస్తే ఇక్కడ పనేచేసే కార్మికులకు ఉపాధి అకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే కాటసాని సీఎం జగన్‌ను కోరారు. ఎమ్మెల్యే కాటసాని విన్నపం మేరకు పసుపల గ్రామ పంచాయతీలోని ప్రజలకు తాగునీటి సమస్య తీర్చేందుకు సీపీడబ్ల్యూఎస్ ద్వారా నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. అదేవిధంగా నాపరాతిగనుల కష్టాలను కూడ తొలగిస్తామని సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి జిల్లాల వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీఐడీసీ చైర్మన్ కర్రగిరిజహర్షవర్ధన్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, కర్రహర్షవర్ధన్‌రెడ్డి, గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, పోచాశీలారెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, గంగుల బిజేంద్రానాథ్‌రెడ్డి, శిల్పాచక్రపాణిరెడ్డి, శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ఎమ్మెల్యే కాటసాని తనయుడు కాటసాని ఓబులరెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, చల్లావిఘ్నేశ్వర్‌రెడ్డి, చల్లా భాస్కర్‌రెడ్డి, గుండం శేషిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, ముక్కమళ్ల పుల్లారెడ్డి, గోపవరం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లె పర్యటన విజయవంతమైంది. నియోజకర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలలు పెద్దఎత్తు తరలిరావడంతో సభ ప్రాంగణం కిటకిటలాడింది. సభా ప్రాంగణం నిండిపోయి జనం బయట రోడ్డు వరకు నిలబడాల్సి వచ్చింది. సీఎం ప్రసంగించేప్పుడు.. సీఎం జగన్.. సీఎం జగన్.. సీఎం జగన్ నినాదాలు హోరెత్తాయి.

జనసంద్రంగా మారిన బనగానపల్లె



వీరభిమాని కేరింతలు...

బనగానపల్లె రూరల్: పట్టణంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం లాంచింగ్‌కు వచ్చిన సందర్భంగా బనగానపల్లె పట్టణం జనసంద్రంగా మారింది. ఉదయం 8 గంటల నుంచే సీఎం హ్యాలిప్యాడ్ సెంటర్ నుంచి బహిరంగ సభా ప్రాంగణం వరకు పెట్రోల్‌బంకు సర్కిల్, శివరామ్ టాకిస్ రోడ్లతోపాటు పట్టణంలోని ప్రధాన రోడ్లు జనంతో నిండిపోయాయి. ఇసుకేస్తే రాలనంతంగా మారింది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో ప్రయాణిస్తున్న బస్సుకు ముఖ్యంగా మహిళాలు రోజా పూలు చెల్లుతో సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఎండతాపాన్ని కూడ లేక్క చేయకుండా సీఎం రాక కోసం ఎదురు చూసిన జనం వైఎస్ జగన్ చూసి సంబరపడ్డారు.



సీఎం సభకు ఉత్సాహంగా వస్తున్న వృద్ధురాలు

సీఎం సభకు తరలిన జనం



చల్లా కుటుంబ సభ్యుల సమక్షంలో సీఎం సభకు భారీగా తరలుతున్న జనం

అవుకు/కొలిమిగుండ్ల/సంజామల: బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభకు అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండల కేంద్రాలతోపాటు గ్రామాల నుంచి జనం భారీగా తరలివెళ్లారు. బస్సులు, కారులు, జీపులు, ద్విచక్ర వాహనాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు కేరింతలు కొడుతూ వెళ్లారు. ఒక్క అవుకు మండలం నుంచి దాదాపు 150 బస్సుల్లో ప్రజలు బయల్దేరారు. అవుకు పట్టణంతో పాటు, ఉప్పలపాడు, కొండమనాయునిపల్లె, జూనూతల గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు సొసైటీ చైర్‌పర్సన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, చల్లా రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చల్లా కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి దాదాపు 100 వాహనాల్లో సీఎం సభకు తరలివెళ్లారు. అవుకు బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు రామన్న ఆధ్వర్యంలో ప్రజలు సభకు వెళ్లారు. అలాగే చెర్లోపల్లెలో కంబగిరిస్వామి, వెంకటేశ్వర్లు , చనుగొండ్లలో రామిరెడ్డి, కాశిపురంలో అయ్యపురెడ్డి, సుంకేసులలో పార్థు, శింగనపల్లెలో ముక్కమళ్ల పుల్లారెడ్డి, మెట్టుపల్లెలో వెంకటేశ్వర్ రెడ్డి, రామవరంలో చిన్న తిమ్మయ్య, కునుకుంట్లలో పురుషోత్తం నాయుడు, ఇస్రానాయక్, మన్నేనాయక్ తాండాలలో లక్మానాయక్ రాముడు నాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివెళ్లారు.


రైతులకు అండగా ఉంటాం




చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

డోన్ రూరల్: రైతులకు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో రాష్ట్ర మీట్‌కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శప్తశైల రాజేష్‌ల ఆధ్వర్యంలో గురువారం నూతన వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా కోత్తకోట గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా చైర్మన్‌గా ఎన్నికైనా సుదర్శన్‌రెడ్డిని శ్రీరాములు, రాజశేఖర్‌రెడ్డి, రాజేష్, వ్యవసాయ అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మల్యాల భాస్కర్‌రెడ్డి, ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏఓ అబ్దుల్‌షఫీ, కేడీసీసీ డైరెక్టర్ తిరుమల్‌రెడ్డి, సర్పంచ్ బంగారు జయచంద్ర, కొత్తకోట గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, గురు, రామక్రిష్ణ, వెంకటేశ్వరరెడ్డి, డి.నాగరాజు, బి.భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



కల్వర్ట్‌ల నిర్మాణానికిశిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి

బేతంచెర్ల: గ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బుగ్గానిపల్లెలో రూ.49 లక్షలతో చేపట్టిన రెండు కల్వర్ట్‌ల నిర్మాణానికి వారు భూమి పూజ చేసి , శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే గ్రామాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి సందర్శించారు. ఆయా కాలనీల్లో ప్రజల తో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, చందురెడ్డి, గూని నాగరాజు, పిట్టల మధు, రఘునాథ్, రంగస్వామి, గోరె బాషా, గుర్రప్ప,నాగేంద్ర, ఎల్లస్వామి పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి బుగ్గన





ప్రారంభానికి ముస్తాబైన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం,రూ.80లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ రోడ్డు

డోన్ : పట్టణంలో పూర్తయిన అభివృద్ధి పనులను శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నిమిషాలకు రెవెన్యూ క్వార్టర్స్ ఆవరణలో రూ.2కోట్లతో నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారన్నారు. 10 గంటలకు స్విమ్మింగ్ పూల్ రోడ్డులోని డాక్టర్ సుబ్బరామయ్య పార్కులో నిర్మించిన యోగా సెంటర్, మహాలక్ష్మి హాస్పిటల్ వద్ద పార్కులో కేఫ్ సెంటర్, కొత్తబస్టాండ్ వద్ద పార్కులో టెన్నిస్, క్రికెట్ నెట్‌కోర్టులను మంత్రి ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా రూ.80లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ రోడ్డును కూడా మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, పట్టణ ప్రజలు తరలివచ్చి ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

వైఎస్సార్, నవాబ్ విగ్రహాల ఆవిష్కరణ



బనగానపల్లె పెట్రోల్‌బంకు కూడలిలో వైఎస్సార్ విగ్రహా ఆవిష్కరణగా విస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె నవాబ్ బహదూర్ మీర్‌ఫజల్ అలిఖాన్ విగ్రహా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మీర్‌ఫజల్ అలీఖాన్

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బనగానపల్లె నవాబ్ బహుదూర్ మీర్‌ఫజల్‌అలిఖాన్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను గురువారం బనగానపల్లె నవాబ్‌వంశీయులు మీర్‌ఫజల్‌అలిఖాన్, ఎమ్మెల్యే కాటసాని కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి తిరుపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సువిశాలమైన పెట్రోల్‌బంకు కూడలిలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఈ సెంటర్‌లో ప్రజల సౌకర్యార్థం ఉచిత మినర్‌వాటర్ ప్లాంట్, ప్రయాణికు కోసం బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మానసవీణ, జెడ్పీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, సర్పంచ్ ఈసారియల్లమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, షేక్‌కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, పెద్దన్న, సజాద్‌హుస్సేన్, కంబగిరి, కలాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిని పరిశీలించిన కమిషనర్

డోన్ టౌన్: ఇటీవల నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ (సెకెండరీ హెల్త్ స్టేట్ కమిషనర్)కమిషనర్ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర మహ్మద్ హనీఫ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి కొత్త భవనాన్ని కలియ తిరుగుతూ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సిబ్బంది తదితర వివరాలపై ఆరా తీశారు. రోగుల సంఖ్య, ఓపీ తదితర విషయాలను అడిగి తెలుసుకన్నారు. ఏప్రిల్ మొదటి వారం నుండి వంద పడకల కొత్త ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు అనురాధ, రమ్య శిల్ప, జయలక్ష్మీ, భవాని, కళ్యాణ్‌బాబు, శాంసన్‌కుమార్, రాజశేఖర్,సాహిన్, జార్జ్,సయ్యద్‌గౌస్, ఆపర్ణ, మాధవి, నర్సింగ్ సూపరిడెంట్ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిని పరిశీలిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వెంకటేష్

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, చైర్మన్

బేతంచెర్ల: ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్‌తో పాటు శుద్ధమైన తాగునీరు అందజేస్తామని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. గురువారం పట్టణానికి సమీపాన బనగానపల్లె రహదారిలోని జగనన్న లేఔట్ కాలనీలో అమృత 2.0 పథకం కింద రూ.2.66 కోట్లతో నిర్మించే 2లక్షల లీటర్ ఓవర్ హెడ్ ట్యాంక్, 6 కిలో మీటర్ల ఇంటర్నల్ పైపులైన్ల ఏర్పాటు, 12 వేల లీటర్ల వాటర్ సంప్ నిర్మాణానికి గురువారం ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్, కమిషనర్ రమేష్ బాబు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబు రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

డోన్ రూరల్ : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం బేటీబచావో, బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులకు చిన్నతనంలోనే వివాహం చేయడం నేరమన్నారు. పెళ్లి చేసినవారితోపాటు సహకరించిన వ్యక్తులపై చర్యలు ఉంటాయన్నారు. బాలికా విద్యను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం పౌష్టికాహార ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం మునేంద్ర, ఉపాధ్యాయులు ముభాకర్, హుసేనమ్మ, ఏఎస్ఎం సుగుణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, విజయలక్ష్మి, ఉషారిణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ హాల్‌టికెట్స్ ఇవ్వాలి

బేతంచెర్ల: పదవ తరగతి పరీక్షలకు హాజరు, ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కోరారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా పరీక్షలకు అందరూ హాజరయ్యేలా, ఏలాంటి షరతులు లేకుండా హాల్ టికెట్లు జారీ చేయాలని విన్నవించారు.

నేడు జాబ్ మేళా

డోన్ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటీఐలో శుక్రవారం ఉదయం 12 ప్రముఖ జాతీయ కంపెనీ ప్రతినిధులతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాలలోపు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లమో, పీజీ అభ్యర్థులు అర్హులన్నారు. వి ద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో హాజరుకావాలని, పూర్తి వివరాలకు 9440224291 నంబరును సంప్రదించాలన్నారు.